# డా॥వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ మరియు భారత వ్యవసాయ పరిశోధన మండలి - వ్యవసాయ సాంకేతిక విజ్ఞాన అనుప్రయోగ సంస్థ, జోన్-10 అధ్వర్యంలో పనిచేస్తున్న కృషి విజ్ఞాన కేంద్రాల విజయ గాథలు




## కృషి విజ్ఞాన కేంద్రాలు
## డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం
## &
## భారత వ్యవసాయ పరిశోధన మండలి - వ్యవసాయ సాంకేతిక విజ్ఞాన అనుప్రయోగ సంస్థ, జోన్-10

సంపాదకులు :

**డా॥ఇ.కరుణశ్రీ,** ప్రధాన శాస్త్రవేత్త & హెడ్
**డా॥కె.వెంకట సుబ్బయ్య,** శాస్త్రవేత్త (హార్టికల్చర్)
**శ్రీ జి.శాలిరాజు,** శాస్త్రవేత్త (ఎంటమాలజి)
**డా॥వి.దీప్తి,** శాస్త్రవేత్త (హార్టికల్చర్)
**డా॥ఎ.దేవివరప్రసాద్ రెడ్డి,** శాస్త్రవేత్త (ఫిషరీ సైన్స్)
**డా॥టి.విజయ నిర్మల,**శాస్త్రవేత్త (వెటర్నరి సైన్స్)
**కె.వి.కె, వెంకటరామన్నగూడెం**

**డా॥పి.లలిత కామేశ్వరి,** సీనియర్ శాస్త్రవేత్త & హెడ్
**డా॥ఎస్.ఆదర్శ,** శాస్త్రవేత్త (ఎంటమాలజి)
**శ్రీ పి.రాజశేఖర్,** శాస్త్రవేత్త (ఎస్.ఎస్.ఎ.సి)
**శ్రీ కె.సి.భానుమూర్తి,** శాస్త్రవేత్త (హార్టికల్చర్),
**కె.వి.కె, పందిరిమామిడి**

**డా॥బి.గోవిందరాజులు,** ప్రధాన శాస్త్రవేత్త & హెడ్
**డా॥ఎమ్.కవిత,** శాస్త్రవేత్త (ప్లాంట్ పాథాలజి)
**డా॥పి.మంజరి,** శాస్త్రవేత్త (వెటర్నరి సైన్స్)
**కు॥ఎస్.ఎమ్.శైలజ,** రీసెర్చ్ అసోసియేట్ (హార్టికల్చర్)
**కె.వి.కె, పెరియవరం**

**శ్రీ జి.సందీప్ నాయక్,** శాస్త్రవేత్త & హెడ్
**డా॥వి.యుగంధర్,** రీసెర్చ్ అసోసియేట్ (హార్టికల్చర్)
**డా॥వి.నాగార్జున,** రీసెర్చ్ అసోసియేట్ (ఎస్.ఎస్.ఎ.స్)
**శ్రీమతి ఆర్.సునీత,**రీసెర్చ్ అసోసియేట్ (హెూమ్ సైన్స్)
**కె.వి.కె, వొనిపెంట**

సంకలనము :

**డా॥ ఆర్.వి.ఎస్.కె.రెడ్డి,** పరిశోధనా సంచాలకులు
**డా॥ బి.శ్రీనివాసులు,** విస్తరణ సంచాలకులు
**డా॥వై.యస్.ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయం**
**డా॥వై.జి.ప్రసాద్,** డైరెక్టర్, ఐ.సి.ఎ.ఆర్-అటారి, జోన్-10




డా॥వై.యస్.ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయం
వెంకటరామన్నగూడెం-534 101
పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

**చిరంజీవ్ చౌధరి, ఐ.ఎఫ్.ఎస్.**
ఉపకులపతి, డా॥వై.యస్.ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయం &
కమీషనర్, ఉద్యానశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం


# తొలిపలుకు

వివిధ పంటలలో నూతన సాంకేతిక యాజమాన్య పద్ధతులను రైతుకు చేరవేయడంలో సఫలీకృతమైనప్పుడు ఆయా విధానాలపై జరిగిన పరిశోధనలు విజయవంతమైనవిగా భావించవచ్చు. పరిశోధనా స్థానాలలో నిరూపించబడిన అంశాలను రైతుల క్షేత్రాలలో పరిశీలించి, ప్రదర్శనల ద్వారా పెద్ద మొత్తంలో రైతులు ఆదరించేలా చేయడంలో భారత వ్యవసాయ పరిశోధన మండలి - వ్యవసాయ సాంకేతిక విజ్ఞాన అనుప్రయోగ సంస్థ, జోన్-10 సంస్థల పర్యవేక్షణలో కృషి విజ్ఞాన కేంద్రాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.

డా॥వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ పరిధిలో గల 4 కృషి విజ్ఞాన కేంద్రాలు పశ్చిమ గోదావరి జిల్లాలోని, వెంకటరామన్నగూడెం, తూర్పు గోదావరి జిల్లాలోని, పందిరిమామిడి, యస్.పి.యస్.ఆర్.నెల్లూరు జిల్లాలోని పెరియవరం, వై.యస్.ఆర్.కడప జిల్లాలోని ఓనిపెంట కేంద్రాలుగా ఆయా జిల్లాలలో వ్యవసాయ, ఉద్యాన మరియు అనుబంధ శాఖలలో మేలైన రకాలను మరియు యాజమాన్య పద్ధతులను పరిచయం చేసి విజయవంతమైన వాటిపై e-ప్రచురణను "**డా॥వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ మరియు భారత వ్యవసాయ పరిశోధన మండలి - వ్యవసాయ సాంకేతిక విజ్ఞాన అనుప్రయోగ సంస్థ, జోన్-10 అధ్వర్యంలో పనిచేస్తున్న కృషి విజ్ఞాన కేంద్రాల విజయ గాధలు**" ప్రచురించడం అభినందనీయం.

ఈ ప్రచురణ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.

*(చిరంజీవ్ చౌధరి)*
ఉపకులపతి & కమీషనర్, ఉద్యానశాఖ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# పరిచయం

డా॥వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ మరియు భారత వ్యవసాయ పరిశోధన మండలి – వ్యవసాయ సాంకేతిక విజ్ఞాన అనుప్రయోగ సంస్థ, జోన్–10 అధ్వర్యంలో నాలుగు (4) కృషి విజ్ఞాన కేంద్రాలు (కె.వి.కెలు) 1) కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా 2) కృషి విజ్ఞాన కేంద్రం, పందిరిమామిడి, తూర్పు గోదావరి జిల్లా 3) కృషి విజ్ఞాన కేంద్రం, పెరియవరం, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా 4) కృషి విజ్ఞాన కేంద్రం, వొనిపెంట, వై.యస్.ఆర్.కడప జిల్లా ఉన్నాయి.

**కె.వి.కెల ముఖ్య విధులు**

- ఆయా ప్రాంతాలకు అనువైన నూతన సాంకేతిక విధానాలను పంటల వ్యవస్థలలోనికి అనుసంధానివచడానికి అవసరమైన క్షేత్రస్థాయి పరిశీలనలు నిర్వహించడం.
- ప్రధమశ్రేణి ప్రదర్శనలను రైతు క్షేత్రాలలో నిర్వహించడం ద్వారా పంటల ఉత్పాదకతను పెంపొందించే సాంకేతిక విధానాలను రైతులకు చేరవేయడం.
- రైతులకు, యువతకు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన విషయజ్ఞానాన్ని, నైపుణ్యతను అందించే విధంగా శిక్షణా కార్యక్రమములు నిర్వహించడం.
- జిల్లాస్థాయిలో పరిజ్ఞాన మరియు వనరుల కేంద్రంగా వ్యవసాయ, ఉద్యాన మరియు అనుబంధ విభాగాలలో అవసరమైన ప్రభుత్వ, ప్రైవేటు మరియు స్వచ్ఛంద రంగాలకు అవసరమైన కారకాలను అందించే విధంగా పనిచేయడం.

ఈ నాలుగు కె.వి.కెల ద్వారా క్షేత్రస్థాయి పరిశీలనలు, ప్రథమ శ్రేణి ప్రదర్శనలు, మరియు వృత్తి శిక్షణల ద్వారా రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించి ఆదాయాన్ని పెంపొవదించడం జరిగినది. ఆ విజయగాధలను వివరించడమైనది.

# విషయసూచిక


| పేజి. నెం. | పేజి. నెం. |
|---|---|
| గిరిజన ప్రాంతాలలో సమీకృత వ్యవసాయ విధానాల అమలు ద్వారా మెరుగైన జీవనోపాధి | 1 |
| జీడిమామిడి తోటల సమగ్ర యాజమాన్యం ద్వారా గిరిజన రైతులకు సుస్థిర జీవనోపాధి కల్పించడం | 2 |
| ఆధునిక పద్ధతులలో  కూరగాయల సాగులో  గిరిజన రైతుల విజయగాథ | 3 |
| సేంద్రియ వ్యవసాయం– పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రైతు విజయగాథ | 4 |
| అమూర్ కామన్ కార్ప్ జాతి చేపలను పెంచుట ద్వారా ఆదాయ అభివృద్ధి | 5 |
| గ్రామీణ మరియు గిరిజన యువతకు  తేనెటీగల పెంపకంపై నైపుణ్యంతో కూడిన ఉపాధి కార్యక్రమం | 6 |
| చిరుధాన్యాల ఉత్పత్తుల ద్వారా గిరిజన మహిళలకు స్వయం ఉపాధి | 7 |
| బహుళ పంటల వ్యవస్థల యాజమాన్యం  – పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రైతు విజయ గాథ | 8 |
| గిరిజన రబ్బరు రైతుల జీవనోపాధి మెరుగుపరుచుటకు కె.వి.కె. చేపట్టిన కార్యక్రమాలు | 9 |
| గిరిజన ప్రజల జలాశయాల్లో కేజ్ ఆక్వాకల్చర్ అభివృద్ధి | 10 |
| అధిక దిగుబడి కోసం చేమగడ్డ రకం–గోదావరి చేమ (కెసిఎస్–3) | 11 |
| నిమ్మలో తవిటి పురుగుల సంహారిణి ఉపయోగించి నల్లి నివారణ | 12 |
| టమాటాలో రెట్టింపు ఆదాయానికి ఆర్కా సామ్రాట్, ఆర్కా అభేద్ | 13 |
| పసుపులో అధిక దిగుబడికై సమగ్ర యాజమాన్య పద్ధతులు | 14 |

# గిరిజన ప్రాంతాలలో సమీకృత వ్యవసాయ విధానాల అమలు ద్వారా మెరుగైన జీవనోపాధి

- ❖ గిరిజన గ్రామాలలో గల వనరులను సమీక్షించి క్రింది సమీకృత వ్యవసాయ నమూనాలను ప్రదర్శనల ద్వారా రైతులకు పరిచయం చేయడం జరిగింది.

  పండ్ల తోటలు – కూరగాయలు – పూలసాగు – తేనెటీగల పెంపకం

  వన్యపంటలు – పాడి – గొర్రెలు/మేకలు/కోళ్ళు – కూరగాయలు

  చేపల పెంపకం – కూరగాయలు – వరి/మొక్కజొన్న/ప్రత్తి/పొగాకు – కోళ్ళ పెంపకం

- ❖ ఈ పద్ధతుల ద్వారా ఒక పంట వ్యర్థాలు మరియొక పంటకు లేదా వ్యవస్థకు ముఖ్య వనరుగా వినియోగించబడి అధిక ఉత్పాదకతను నమోదు చేసినవి. వివిధ నమూనాలలో సరాసరిగా...

  : చేపల ఉత్పత్తి – 4–8 ట/హె  : కూరగాయలు – 2–3 ట/హె.

  : కోళ్ళ ద్వారా ఆదాయం రూ. 20,000/– నుండి రూ. 24,000/– సం॥నకు

  : ఇతర పంటల నుండి ఆదాయం రూ. 30,000/– నుండి రూ. 80,000/– హె. చొప్పున నమోదు చేయబడినది.

- ❖ వివిధ సమీకృత వ్యవసాయ విధానాల అమలు ద్వారా సరాసరిన రూ. 90,000/– నుండి రూ. 1,20,000/– నికర ఆదాయం ఒక హెక్టారుకు నమోదు చేయబడినది. ఏక పంట విధానంలో నికర ఆదాయం రూ. 40,000/– నుండి రూ. 50,000/– హె.కు నమోదు చేయబడినది.



భాకృ अनुप ICAR

**కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్**

Dr. Y.S.R. Horticultural University

# జీడిమామిడి తోటల సమగ్ర యాజమాన్యం ద్వారా గిరిజన రైతులకు సుస్థిర జీవనోపాధి కల్పించడం

- కె.వి.కె., వెంకటరామన్నగూడెం వారిచే గిరిజన ఉప ప్రణాళిక కార్యక్రమం ద్వారా జీడిమామిడి తోటలలో సమగ్ర పోషక యాజమాన్యం మరియు సస్యరక్షణ(20), టీ దోమ నివారణ (200) పై ప్రదర్శనలు నిర్వహించబడినవి.
- భూసార పరీక్షలు నిర్వహించి 20 క్షేత్రాలలో సేంద్రియ ఎరువులు, నత్రజని, భాస్వరం మరియు పొటాష్ ఎరువులతో పాటు సూక్ష్మ పోషకాలు ముఖ్య వనరులుగా రైతులకు అందించబడినవి.
- సకాలంలో ఈ వనరులు వినియోగించుకునేలా ఐ.టి.డి.ఎ మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో రైతులను ప్రోత్సహించడం జరిగింది.
- ఈ కార్యక్రమంలో పాల్గొన్న మొత్తం 223 మంది రైతులు ఈ సీజనులో (2015 –16) 57.8 టన్నుల జీడిగింజలను (12% వృద్ధితో) కిలో రూ.123.50/– లు సరాసరి రేటుతో విక్రయించారు.
- ఎకరానికి సగటున 31,250/– రూపాయల నికర ఆదాయంతో గిరిజన రైతులు ఉపాధి పొందారు.



కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం,
పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

# ఆధునిక పద్ధతులలో కూరగాయల సాగులో గిరిజన రైతుల విజయగాధ

- పశ్చిమ గోదావరి జిల్లాలోని గిరిజన గ్రామాలలో కూరగాయ రైతులు నీటి ఎద్దడి, నాణ్యమైన విత్తనాల కొరత, ఆధునిక సేద్య పద్ధతులపై అవగాహన లేకపోవడం కారణంగా అధిక దిగుబడులు పొందలేక పోతున్నారు.
- ఈ అంశాన్ని గుర్తించి, కె.వి.కె. వారిచే గిరిజన ఉప ప్రణాళిక క్రింద 24 గ్రామాలను ఎంపిక చేసి, 100 ఎకరాలలో ఆధునిక సేద్య పద్ధతులలో బెండ, వంగ, చిక్కుడు, బీర, సొర మొదలగు పంటలపై ప్రదర్శనలు నిర్వహించబడినవి.
- డ్రిప్ పద్ధతిలో సమర్ధ నీటి వినియోగం, మల్చింగ్ వాడకం, మేలు రకం విత్తనాలు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు మరియు శాశ్వత పందిర్ల నిర్మాణం వంటి అధునిక పద్ధతులు రైతులకు అందుబాటులోకి తీసుకురాబడినవి.
- దీని ద్వారా ప్రదర్శనాక్షేత్రాలలో 40% నుండి 50% వరకు నీటి ఆదా, 30% నుండి 60% వరకు అధిక దిగుబడులు మరియు మంచి నాణ్యమైన అధిక దిగుబడులతో మార్కెట్‌లో అధిక ధర నమోదు చేయబడినది.
- గిరిజన రైతులు కూరగాయల సాగుపై ఆసక్తి చూపుతూ ఎకరాకు సంవత్సరానికి రూ.40,000/- నుండి రూ.1,20,000/- వరకు నికర ఆదాయం పొందుతున్నారు.



# సేంద్రియ వ్యవసాయం- పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రైతు విజయగాధ

- శ్రీ నీరుకొండ సత్యనారాయణ గారు, పశ్చిమ గోదావరి జిల్లా లోని కొవ్వూరు మండలం, దొమ్మేరు గ్రామ రైతు.
- గత 10 సం॥లుగా అరటి, బొప్పాయి మరియు కూరగాయలు సేంద్రీయ విధానాలతో పండిస్తున్నారు.
- వారి క్షేత్రంలో 14 రకాల సేంద్రియ ఎరువులను మరియు ఉత్పత్తులను తయారుచేసి, వినియోగిస్తున్నారు.
- పంట వ్యర్థాలను మల్చింగ్‌గా అరటి మరియు బొప్పాయి పంటలలో వినియోగిస్తున్నారు.
- ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయ విధానాలలో భాగంగా ఆగాకర మరియు అరటి ఉత్పత్తిని సఫల గాథగా నమోదు చేశారు.
- రాష్ట్రంలోని 35-40 మంది రైతులను సేంద్రీయ వ్యవసాయ విధానాలవైపు ప్రోత్సహించారు.
- సేంద్రియ వ్యవసాయ విధానాల వల్ల బయటి ఉత్పాదకాల వినియోగం తగ్గి, సాగు ఖర్చు నియంత్రించబడి, నాణ్యమైన పంటకు అధిక మార్కెట్ డిమాండ్ కల్పించబడినది.








భాకృ अनुप ICAR

కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

# అమూర్ కామన్ కార్ప్ జాతి చేపలను పెంచుట ద్వారా ఆదాయ అభివృద్ధి

- కార్ప్ జాతి చేపల ప్రజాతులలో కామన్ కార్ప్ ముఖ్యమైన రకం.
- అమూర్ కామన్ కార్ప్ అను అభివృద్ధి పరచిన కామన్ కార్ప్ ప్రజాతిని కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్న గూడెం పరిధిలోని 6 గ్రామాలలో ఎకరాకు 800 చొప్పున ఇతర కార్ప్ జాతి చేపలతో కలిపి పెంపకంపై ప్రదర్శనలు జాతీయ మత్స్య అభివృద్ధిబోర్డు, హైదరాబాద్ వారి సహకారంతో నిర్వహించబడినవి.
- ఈ రకం చేపలు సరాసరి 27% అధిక పెరుగుదలను నమోదు చేసినవి.
- ఆరు నెలల వ్యవధిలో 845 గ్రాముల సరాసరి బరువుతో అత్యధికంగా 2250 గ్రాములు మరియు అత్యల్పంగా 720 గ్రాములు గా నమోదయినది.
- పశ్చిమ గోదావరి జిల్లాలోని వాతావరణ పరిస్థితులకు అనుగుణమైనవి మరియు చలికాలంలో మంచి ఎదుగుదలను కలిగి తక్కువ కాలంలో పట్టుబడికి వచ్చే రకంగా గుర్తించబడినది.






కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం,
పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

# గ్రామీణ మరియు గిరిజన యువతకు తేనెటీగల పెంపకంపై నైపుణ్యంతో కూడిన ఉపాధి కార్యక్రమం

- తేనెటీగలు ఎపిస్ మెల్లిఫెరా మరియు ఎపిస్ సెరానా ఇండికా రకాల పెంపకం గ్రామీణ మరియు గిరిజన యువతకు ఉపాధి మరియు నైపుణ్యత అభివృద్ధి కార్యక్రమంగా గుర్తించబడినది.
- కె.వి.కె., వెంకటరామన్నగూడెం నందు "తేనెటీగల పెంపకం"పై శిక్షణా కార్యక్రమాలు ఆర్.కె.వి.వై. మరియు గిరిజన ఉప ప్రణాళిక పథకాల క్రింద గ్రామీణ మరియు గిరిజన యువతకు నిర్వహించబడినవి.
- గిరిజన గ్రామాలైన కామయ్యకుంట, బండార్లగూడెం, అలివేరు, లంకలపల్లి మరియు పందుగూడెం గ్రామాలకు చెందిన గిరిజన యువతకు ఎపిస్ సెరానా ఇండికా రకం తేనెటీగల పెట్టెలు గిరిజన ఉప ప్రణాళిక క్రింద ఇవ్వబడినవి.
- కె.వి.కె. శాస్త్రవేత్తలు ఆయా గ్రామాలలో తేనెటీగల పెట్టెల నిర్వహణను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, మెళకువలను తెలియజేశారు.
- ఒక్కొక్క పెట్టె నుండి సంవత్సరానికి 20 – 25 కిలోల తేనెను తీసి కిలో రూ.300 – 500/- వరకు విక్రయించడం ద్వారా ఆదాయం పొందుతున్నారు.








కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం,
పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

# చిరుధాన్యాల ఉత్పత్తుల ద్వారా గిరిజన మహిళలకు స్వయం ఉపాధి

- ముప్పై మంది గిరిజన మహిళలకు చిరుధాన్యాల ఉత్పత్తుల తయారీపై మూడు రోజుల శిక్షణ కె.వి.కె., వెంకటరామన్నగూడెం నందు నిర్వహించబడింది.
- "గిరివనిత" మరియు "గిరిపోషణ" అనే రెండు సంఘాలుగా ఏర్పాటుచేసి ఐ.టి.డి.ఎ., కోటరామచంద్రాపురం ప్రాంగణంలో చిరుధాన్యాల ఉత్పత్తుల యూనిట్లను గిరిజన ఉప ప్రణాళిక నిధుల ద్వారా ఏర్పాటు చేయబడినవి.
- ఐ.టి.డి.ఎ వారు రూ.30,000/- భ్రమణ నిధిగా ఏర్పాటు చేయగా, కె.వి.కె వారి సాంకేతిక సహకారంతో "శ్రీఫుడ్స్" అనే పేరును రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు "ఎఫ్.యస్.యస్.ఎ.ఐ" రిజిస్ట్రేషన్ కలిగి చిరుధాన్యాల ఉత్పత్తుల తయారీ, ప్యాకింగ్ మరియు మార్కెటింగ్ నిర్వహించబడుతున్నది.
- గిరిజన మహిళలు మల్టీగ్రెయిన్ మాల్ట్, మల్టీగ్రెయిన్ బిస్కెట్స్, జొన్న బిస్కెట్స్, రాగి బిస్కెట్స్ మొదలగు ఉత్పత్తులను తయారుచేసి 26 గిరిజన సంక్షేమ పాఠశాలలకు మరియు సూపర్ మార్కెట్లకు సరఫరా చేస్తున్నారు.
- ఈ ఉపాధి కార్యక్రమం ద్వారా ఒక్కొక్క సంఘం నెలకు సుమారు రూ. 2,00,000/- వ్యాపారం చేయడంతోపాటు ఒక్కొక్క మహిళ రూ.5,000/- నుండి రూ.6,000/- ఆదాయాన్ని పొందుతున్నారు.








కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం,
పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

# బహుళ పంటల వ్యవస్థల యాజమాన్యం -

# పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రైతు విజయ గాథ

- శ్రీ ముళ్లపూడి మురళీకృష్ణ పశ్చిమ గోదావరి జిల్లాలోని చాగల్లు మండలం, కలవలపల్లి గ్రామ రైతు.
- గత 15 సం॥లుగా కొబ్బరి మరియు ఆయిల్ పామ్ ఆధారిత బహుళ పంటల యాజమాన్యంపై కృషి చేస్తున్నారు.
- మొదటిసారిగా జిల్లాలో ఆయిల్‌పామ్ లో సూక్ష్మ సేద్యం మరియు ఫెర్టిగేషన్ విధానాన్ని అమలు చేశారు.
- ఆయిల్‌పామ్ పంటలో అంతరపంటగా కోకో సాగును తొలిసారిగా జిల్లాలో చేపట్టడంతో పాటు, కోకో ఆకులను ఆయిల్‌పామ్ చెట్లకు మల్చింగ్‌గా మరియు సేంద్రియ ఎరువుగా వినియోగిస్తున్నారు.
- జాజికాయ పంటను కొబ్బరి మరియు ఆయిల్‌పామ్ తోటల్లో అంతరపంటగా తొలిసారి ప్రవేశపెట్టి మంచి ఫలితాలు పొందారు. ఈ పంట ఇతర అంతరపంటల కంటే తక్కువ శ్రమతో అధిక లాభాలు పొందటానికి అనువైనదిగా గుర్తించారు.
- జిల్లా ఉద్యానశాఖ సహాయంతో 250 హెక్టార్లలో జాజికాయ పంటను ఇతర రైతుల పొలాలలో వేయడానికి సహకరించారు.







**కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం,**
**పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్**

# గిరిజన రబ్బరు రైతుల జీవనోపాధి మెరుగుపరుచుటకు కె.వి.కె. చేపట్టిన కార్యక్రమాలు

- కెవికె, పందిరిమామిడి సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, రంపచోడవరం మరియు సెంట్రల్ రబ్బరు బోర్డు, రంపచోడవరం వారు సంయుక్తంగా మారేడుమిల్లి మండలానికి చెందిన 220 మంది గిరిజన రబ్బరు రైతులకు "రబ్బరు ట్యాపింగ్ మరియు ప్రోసెసింగ్" పై శిక్షణ ఇవ్వడం జరిగింది.
- కె.వి.కె. పందిరిమామిడి వారు గిరిజన ఉప ప్రణాళికలో భాగంగా మారేడుమిల్లి మండలం, పందిరిమామిడికోటకు చెందిన గిరిజన రబ్బరు రైతుల సంక్షేమ సంఘం అను రైతు ఉత్పత్తి సంఘంలోని శిక్షణ పొందిన 20 మంది గిరిజన రబ్బరు రైతులకు రెండు రబ్బరు రోలర్లు, ట్యాపింగ్ మరియు ప్రోసెసింగ్ పరికరాలు ఇవ్వడం జరిగింది.
- ఈ 20 మంది గిరిజన రైతులు రబ్బరు ట్యాపింగ్ మరియు ప్రోసెసింగ్ మొదలు పెట్టి 2019-20 సం॥నకు గాను 5430 కేజీల (రూ. 130/-) రబ్బరు షీట్లు (ఆర్ఎస్ఎస్ గ్రేడ్) తయారు చేసి, తద్వారా మొత్తం రూ. 7,05,900/-సంపాదించడం జరిగింది.
- ఒక గిరిజన రబ్బరు రైతు సంవత్సరానికి 160 రోజులు ట్యాపింగ్ మరియు ప్రోసెసింగ్ చేసుకుని రూ. 35,295/-ఆదాయాన్ని పొందడం జరిగింది.



కృషి విజ్ఞాన కేంద్రం, పందిరిమామిడి,
తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

# గిరిజన ప్రజల జలాశయాల్లో కేజ్ ఆక్వాకల్చర్ అభివృద్ధి

తూర్పు గోదావరి జిల్లా లోని రంపచోడవరం మండలంలో భూపతిపాలెం మరియు ముసురుమిల్లి జలాశయాల్లో రెండు మధ్యస్థ నీటి పారుదల ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ నీటిపారుదల ప్రాజెక్టుల వల్ల ప్రభావితమైన 147 గిరిజన కుటుంబాలకు 2014 వ సం॥లో శిక్షణ ఇచ్చి, రెండు "ప్రాథమిక గిరిజన మత్స్యకారుల సహకార సంఘాలు" గా నమోదు చేయబడ్డాయి. మరియు 41 గిరిజన రైతులకు పి.ఎఫ్.టి.సి.ఎస్.లో సభ్యత్వం లభించింది. 70 మంది గిరిజన రైతులకు మంచినీటి చెరువులలో చేపల పెంపకం మరియు యాజమాన్య పద్ధతులపై 5 రోజుల శిక్షణా కార్యక్రమమును కృషి విజ్ఞాన కేంద్రం, పందిరిమామిడి నందు నిర్వహించబడినది. ఈ గిరిజన కుటుంబాల సామాజిక ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు కె.వి.కె., పందిరిమామిడి వారు 2016-17వ సం॥లో ఈ రెండు జలాశయాలలో కేజ్ ఆక్వా కల్చర్‌ను ఏర్పాటు చేసి వారికి తగిన శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి కల్పించడం జరిగింది.

చేపల ఉత్పత్తి :

1. మొత్తం కేజ్‌లు : 12
2. మొత్తం చేపల సంఖ్య (విడుదల చేసినవి) : 16,000 చొప్పున (ఐ.ఎమ్.సి. - చేప పిల్లలు - కట్ల, రోహు, మృగాల, గడ్డిచేప)
3. మనుగడ రేటు : 50 శాతం (8000 పిల్లలు)
4. పెరుగుదల (సరాసరి బరువు ) : 1.2 కిలోలు (850 గ్రా॥ నుండి 1150 గ్రా॥లవరకు)
5. వయస్సు : 12 నెలలు
6. మొత్తం చేపల ఉత్పత్తి : 9600 కిలోలు
7. అమ్మకం ధర : రూ. 100/- కిలో
8. మొత్తం రాబడి : రూ. 9,60,000/-
9. మొత్తం పెట్టుబడి (దాణా ఖర్చు) : రూ. 2,40,000/-
10. నికర రాబడి : రూ. 7,20,000/-
11. ఆదాయ : వ్యయ నిష్పత్తి : 4:1








కృషి విజ్ఞాన కేంద్రం, పందిరిమామిడి,
తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

# అధిక దిగుబడి కోసం చేమగడ్డ రకం -

# గోదావరి చేమ (కెసిఎస్-3)

- కృషి విజ్ఞాన కేంద్రం, పెరియవరం నాలుగు వేర్వేరు ప్రదేశాలలో క్రొత్త చేమగడ్డ రకం, గోదావరి చేమ (కెసిఎస్-3)ను ప్రవేశపెట్టింది.
- ప్రతి రైతుకు 50 కిలోల కెసిఎస్-3 దుంపలను అందించారు.
- రైతులకు చేమగడ్డ సాగు పద్ధతులపై క్యాంపస్‌లో మరియు వెలుపల శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.
- రైతుల మునుపటి సాధనతో పోలిస్తే ఈ రకంలో అధిక దిగుబడులు మరియు ప్రారంభ పరిపక్వత (5-5.5 నెలలు) నమోదు చేయబడ్డాయి.
- స్థానిక రకాలతో పోలిస్తే ఈ రకం ఫైటోఫ్తోరా ఆకుమాడు తెగులును తట్టుకుంటుంది.క్రొత్తగా ఆచరించిన పద్ధతితో నికర ఆదాయం రూ.6,90,000/-, అదే రైతుల ఆచరణలో ఉన్న సాధనతో నికర ఆదాయం రూ.4,25,000/-.
- వ్యయ ప్రయోజన నిష్పత్తి 1:5.3 కూడా తులనాత్మకంగా ఎక్కువ.



# నిమ్మలో తవిటి పురుగుల సంహారిణి ఉపయోగించి నల్లి నివారణ

- నిమ్మలో నల్లి ఆశించడం వల్ల దిగుబడి తగ్గడమేగాక నాణ్యత లోపిస్తుంది.
- ప్రొపర్గైట్–ద్రవ మరియు పొడి రూపంలో లభిస్తుంది. ఇది బ్రాడ్ స్పెక్ట్రం నాన్‌సిస్టమిక్ అకారిసైడ్, ఏరియల్ మరియు ఎయిర్ బ్లాస్ట్ పిచికారికి అనువైనది.
- స్పైరోమెసిఫెన్ – కీటకం ఎదుగుదలకు నిరోధంగా పనిచేస్తుంది, పురుగులలో జననశక్తిని హరించి వేస్తుంది మరియు తేనెటీగలకు సురక్షితం.
- రెండూ స్థానిక మార్కెట్లో తక్కువ ఖర్చుతో లభిస్తాయి మరియు సహజ శత్రువులకు సురక్షితమైనవి మరియు తెగుళ్ళను లక్ష్యంగా చేసుకుని చాలా ప్రభావవంతంగా పని చేస్తాయి.
- రైతులకు ప్రభావితమైన నల్లి నివారణలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. రైతుల మునుపటి సాధనతో పోలిస్తే ఈ పద్ధతిలో దిగుబడులు అధికంగా రావడం జరిగింది.
- రసాయనాలను ప్రత్యామ్నాయంగా ఒకదాని తరువాత ఒకటి ఉపయోగించబడుతున్నందున తెగులు పునరుత్థానం కూడా తక్కువగా ఉంది.
- ఈ రసాయనాలను ఉపయోగించడం ద్వారా తక్కువ సాగుతో అధిక రాబడి.
- కొత్తగా ఆచరించిన పద్ధతితో నికర ఆదాయం రూ. 35,000/–, అదే రైతుల ఆచరణలో ఉన్న సాధనతో నికర ఆదాయం రూ. 31,500/–.
- వ్యయ ప్రయోజన నిష్పత్తి 1:3:69 కూడా తులనాత్మకంగా ఎక్కువ.







కృషి విజ్ఞాన కేంద్రం, పెరియవరం,
యస్.పి.యస్.ఆర్.నెలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

# టమాటాలో రెట్టింపు ఆదాయానికి ఆర్కా సామ్రాట్, ఆర్కా అభేద్

- వై.యస్.ఆర్. కడప జిల్లాలో టమాట పంట 7539 హెక్టార్ల విస్తీర్ణంలో సాగుచేయబడుతూ 42 టన్నుల ఉత్పాదకతనిస్తుంది. టమాట పంటను ఆశించే ఆకుమచ్చ తెగులు, వెర్రి తెగులు, ఆకుముడత తెగుళ్ళ వలన దిగుబడి మరియు కాయ నాణ్యత గణనీయంగా తగ్గుతుంది. ఈ తెగుళ్ళను తట్టుకునే అధిక దిగుబడినిచ్చే నూతన వంగడాలైన ఆర్కా సామ్రాట్ మరియు ఆర్కా అభేద్ లను కృషి విజ్ఞాన కేంద్రం, ఒనిపెంట శాస్త్రవేత్తలు పరిచయం చేశారు.
- ఇమిడాక్లోప్రిడ్ @ 0.5%, మాంకోజెబ్ @ 0.25% మరియు ట్రైకోడెర్మా విరిడి తో విత్తన శుద్ధి చేసి, కోకోపీట్‌లో ఆర్కా మైక్రోబియల్ కన్సార్షియం 20 గ్రా./లీ ను కలిపి నారును పెంచి రైతులకు ఇవ్వడం జరిగింది.
- పరిచయం చేసిన నూతన వంగడాలైన ఆర్కా సామ్రాట్, ఆర్కా అభేద్ మరియు రైతు పండించు రకముతో పోల్చినట్లయితే నారుకుళ్ళు తెగులు 13.3%, 25.3% మరియు 27.8%, ఆకుముడుత 5.37%, 3.22% మరియు 7.52% మరియు టమాట స్పొటెడ్ విల్ట్ వైరస్ 3.86%, 4.28% మరియు 9.64%గా నమోదు చేయడమైనది.
- రైతులు ఆర్కా అభేద్ సాగు చేయడం వలన హెక్టారుకు రూ.2,57,592/-, ఆర్కా సామ్రాట్ ను సాగు చేయడం వలన రూ.2,78,796/-.మరియు రైతు వారీ పద్ధతిలో రూ.1,88,000/- ఆదాయము వచ్చినది.
- ఆర్కా అభేద్, ఆర్కా సామ్రాట్ వంగడాల కాయలు ఎక్కువ కండ కలిగి తక్కువ రసం ఉండుట వలన దూరప్రాంత రవాణాకు అనుకూలముగా ఉండి రైతుకు మంచి ఆదాయాన్నిస్తుంది.








కృషి విజ్ఞాన కేంద్రం, వొనిపెంట,
వై.యస్.ఆర్.కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్

# పసుపులో అధిక దిగుబడికై సమగ్ర యాజమాన్య పద్ధతులు

- కడప జిల్లాలో పసుపు పంట 2476 హెక్టార్ల విస్తీర్ణంలో సాగుచేయబడుతూ 9904 టన్నుల ఉత్పత్తి నిస్తుంది. పసుపును సుగంధ పంటగానే  కాక ఆహార పదార్థాలకు రంగు, రుచి, సువాసనలు చేర్చుటకు, ఔషధాలలోను మరియు వస్త్ర పరిశ్రమల్లోను ఉపయోగిస్తారు.
- పసుపును సమతలమడుల పద్ధతి, బోదెసాళ్ళ పద్ధతి ద్వారా సాగు చేయడం వల్ల నీరు నిలిచి దుంపకుళ్ళు ఎక్కువగా ఆశిస్తూ  14% వరకు దిగుబడి తగ్గుచున్నది.  అంతేకాక సమతుల్య పోషక యాజమాన్యం పాటించకపోవడం వల్ల పోషక లోపాలు ఏర్పడి  దిగుబడి తగ్గుచున్నది.
- మాంకోజెబ్ @ 0.3% (40 నిమిషాల పాటు) మరియు ట్రైకోడెర్మా విరిడి @ 0.5% (30 నిమిషాల పాటు) మందు ద్రావణంలో విత్తనశుద్ధి చేసి, ద్రవరూప జీవన ఎరువులైన అజోస్పైరిల్లం, ఫాస్పరస్ సాల్యుబిలైజింగ్ బాక్టీరియాను  (500 మి.లీ. ఎకరాకు) 200 కిలోల పశువుల ఎరువుతో  కలిపి కొమ్ములను విత్తే ముందు పొలములో చల్లుకోవాలి.
- సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించిన పొలంలో రూ.5,80,800/- మరియు రైతు వారీ పద్ధతిలో రూ.5,39,734/- ఆదాయము వచ్చినది.









కృషి విజ్ఞాన కేంద్రం, వొనిపెంట,
వై.యస్.ఆర్.కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్




Arka Abhed
Arka Samrat

# KRISHI VIGYAN KENDRAs
# Dr. Y.S.R. HORTICULTURAL UNIVERSITY
# ICAR-ATARI, ZONE-X




**కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం,**
**పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 534101**

**కృషి విజ్ఞాన కేంద్రం, పందిరిమామిడి,**
**తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్–533288**

**కృషి విజ్ఞాన కేంద్రం, పెరియవరం,**
**యస్.పి.యస్.ఆర్.నెలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్–524132**

**కృషి విజ్ఞాన కేంద్రం, వొనిపెంట,**
**వై.యస్.ఆర్.కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్–516173**